MANAPRAGATHI NEWS CHANNEL

RNI-TEL/2014/56375

జిల్లా ప్రగతి

# మన ప్రగతి

ప్రతి అక్షరం ప్రగతి కోసం

....తెలుగు జాతీయ దిన పత్రిక

విలేకరులు కావలెను

పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత

సంప్రదించండి :

మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)

M.A., B.Ed.

సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:243 బుధవారం 14 మే 25 పేజీలు:11 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

- అది మన సంప్రదాయం..విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోదీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



మన ప్రగతి న్యూస్ చండీఘడ్,
ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు

మిగతా 2వ పేజిలో..

# టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

- ఆదాయార్జన శాఖలపై మరోమారు సమీక్ష
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



మన ప్రగతి న్యూస్ అమరావతి,
టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయార్జన శాఖలపై మంగళవారం ఆయన మరోసారి సమీక్ష నిర్వహించారు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తుంది సీఎం చంద్రబాబు అన్నారు.. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఏడాది రూ. 1 లక్షా 34 వేల కోట్లకు పైగా ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు సాంకేతికత వినియోగంతో

మిగతా 2వ పేజిలో..

# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

## గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు.. లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు



మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,
ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి

మిగతా 2వ పేజిలో..

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

## రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి



మన ప్రగతి న్యూస్ భద్రాద్రి కొతగూడెం,
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ

మిగతా 2వ పేజిలో..

# పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

- ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్
- తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా
- నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



మన ప్రగతి న్యూస్ న్యూఢిల్లీ,
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ

మిగతా 2వ పేజిలో..

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

మన ప్రగతి న్యూస్ విజయవాడ, : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట దక్కింది. టీడీపీ కార్యకర్త సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టయిన అతడికి ఎస్సీ, ఎస్టీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో 90 రోజులకు పైగా జైల్లో ఉన్న వంశీ.. ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇటీ-వల ఇరు వర్గాల తరపు న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు నేడు డిఫెన్స్ వాదనలతో ఏకీభవిస్తూ వంశీకి బెయిల్ మంజూరు చేసింది. వంశీ తోపాటు- మరో నలుగురికి కూడా బెయిల్ మంజూరు చేసింది. 2023లో గన్నవరం టీ-డీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసును నీరు కార్చేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ పన్నిన పథకం తిరిగి ఆయన మెడకే చిక్కుకుంది. టీ-డీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు వాపస్ తీసుకునేలా తన సోదరుడు ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, భయపెట్టారని...

మిగతా 2వ పేజిలో..

# ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

- ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యం
- ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేశ్ వెల్లడి

మన ప్రగతి న్యూస్ అమరావతి,
రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు-లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ప్లాట్ ఫాం మీదకు

మిగతా 2వ పేజిలో..

జిల్లా ప్రగతి
మన ప్రగతి
RNI-TEL/2014/56375
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
14.05.2025

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే..

**మొదటిపేజీ తరువాయి..** ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపూర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.

ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపూర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

**మొదటిపేజీ తరువాయి..** ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

**మొదటిపేజీ తరువాయి..** కిడ్నాప్ కూడా చేశారని కిరణ్ అనే యువకుడు పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వల్లభనేని వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొని హైదరాబాద్‌లో అతడిని అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసును నీరుగార్చే ఉద్దేశంతోనే వల్లభనేని వంశీ, అతడి అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంతోపాటు- దాడి చేశారని పోలీసు దర్యాప్తులో తేలింది. తనకు అనారోగ్యంగా ఉందని రెండు సార్లు బెయిల్ మంజూరు కోరుతూ ఎస్సీ ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, రెండు పిటిషన్లు తిరస్కరించిన న్యాయస్థానం మూడోసారి బెయిల్ పిటిషన్‌ను అంగీకరించింది. తనకు అనారోగ్యంగా ఉందని, ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ వివరించడంతో డిఫెన్స్ వాదనలను ఏకీభవిస్తూ బెయిల్ మంజూరు చేసింది.

## ఎపి చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### మర్యాదపూర్వక భేటీయేనన్న సిఎంవో

**అమరావతి, మే13 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మంగళవారం విజయవాడలోని చీఫ్ జస్టిస్ నివాసంలో ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు- తెలుస్తోంది. ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతోపాటు- ఇటీవల రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి.. అందులో హైకోర్టు నిర్మాణ సముదాయం, జడ్జిల క్వార్టర్స్ నిర్మాణంతోపాటు- చీఫ్ జస్టిస్ నివాసానికి సంబంధించిన డిజైన్లను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాకూర్‌కు సీఎం చంద్రబాబు వివరించారని సమాచారం. అయితే ఈ భేటీ-లో చర్చించిన అంశాలను ఉన్నతాధికారులు ఎవరూ ధృవీకరించ లేదు. అయితే ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టుకు సైతం మే 12వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజులపాటు- సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి హైకోర్టుతోపాటు- అసెంబ్లీ, వివిధ భవనాల నిర్మాణాలకు -టె-ండర్లు పిలిచారు. ఆ -టె-ండర్లు సైతం ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. మరోవైపు ఆ భవన నిర్మాణాల ఆకృతులకు సంబంధించిన -టె-ండర్లూ పూర్తయ్యాయి. వీటన్నింటిని పరిశీలించి సలహాలు సూచనలు తీసుకునేందుకే హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సీఎం చంద్రబాబు కలిసి ఉంటారనే ఒక చర్చ ప్రధానంగా నడుస్తోంది.

## లంచం తీసుకుంటే పట్టుబడ్డ డిఎస్పీ

### సోదాలు చేయగా ఇంట్లో వంద బుల్లెట్లు లభ్యం

**హైదరాబాద్, మే13 :** ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు- పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు- మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు- ఉన్నట్లు- గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉ÷ూ పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

### ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి ధాన్యం సేకరణ

**హైదరాబాద్, మే13 :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తి అయినట్లు- పేర్కొనింది. మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు. ఇక, 2023- 24 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.. 2022-23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు- చెప్పుకొచ్చారు. అయితే, గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసిందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. 2023- 24లో 7,178 కేంద్రాలు ఏర్పాటు- చేయగా.. ఈసారి 8,245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

## బాబు హనీమూన్ పూర్తయ్యింది: గిడుగు

**న్యూఢిల్లీ, మే13 :** సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వాటిని అమలు చేయలేక డకౌట్ అయ్యారని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారన్నారు. చంద్రబాబు తీరు చూస్తే వాగ్దానాలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ పూర్తయ్యిందని చమత్కరించారు. అమరావతి పేరుతో మళ్లీ భూసేకరణ చేయడానికి మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. గతంలో భూమి ఇచ్చిన రైతులకే ప్రభుత్వం ఆర్థికంగా న్యాయం చేయలేదన్నారు. అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అమరావతికి 7 వేల ఎకరాలు సరిపోతుందని గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు.

## అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ

### భారీగా తరలివచ్చిన భక్తులు

**శ్రీకాకుళం, మే13 :** డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిమానోత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. గ్రామంలో ఈ పండగ 120 ఏళ్ల తరువాత నిర్వహించడంతో పెద్ద ఎత్తున యాత్రికలు వచ్చారు. సుమారు కోటి రూపాయల వరకు పండగ నిమిత్తం ఖర్చు పెట్టారు. గత నెల 22వ తేదీ నుంచి పండగ ఏర్పాట్లు- చేశారు.

## పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

**మొదటిపేజీ తరువాయి..** నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

## ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి..** తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ-, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టు-బడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు- చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. ఐటీ-, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

**మొదటిపేజీ తరువాయి..** పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలన్నారు.. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ- ఏర్పాటు- చేయాలని సూచించారు.. ఆదాయార్జన శాఖలపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులకు పన్ను వసూళ్లు, ఎగవేతదారుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు సీఎం చంద్రబాబు.. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్నప్పటికీ.. పన్ను ఆదాయంలో ఆ స్థాయిలో లేదు.. అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు.. ఇక, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణాశాఖ ఆదాయం పెరుగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు..? హైదరాబాద్ లేని లోటు- పూడ్చుకోవాలి... మనకు ఆదాయం వచ్చే హైదరాబాద్ లాంటి నగరం లేనందున.. దానిని పూడ్చుకునే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు...

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి..** యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

## ఈతకు వెళ్లిన ఐదురుగు బాలుర గల్లంతు

**కడప, మే13 :** వైఎస్ఆర్ కడప జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. చెరువులోకి ఈతకు వెళ్లిన ఐదుగురు బాలురు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది. చెరువులో గల్లంతైన మిగతా వారి కోసం పోలీసులు, గ్రామస్తులు గాలిస్తున్నారు. చెరువు వద్ద ఐదుగురు బాలురికి సంబంధించిన దుస్తులు ఉండడంతో ఐదుగురు నీట మునిగి నట్లు- భావిస్తున్నారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొనాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సురేష్ గొండ**




మన ప్రగతిన్యూస్ /జుక్కల్

జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ తగాలు, పోరాటలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి వాటి అమలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీర్వంగ ప్రయత్నిస్తుంది.ఈ కోడ్స్ అమలు జరుగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుంది.కార్మికుల సమిష్టి బేరసాల శక్తి నెర్వీరం చేయబడుతుంది.ఉద్యోగ భద్రత.ఉపాధి కోలిపోతారు.కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఈ సందర్భంగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ అన్నారు. దేశంలోని పరిస్థితిని వాటిని సమీక్ష చేసిన కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు బిజేపి ప్రభుత్వ ప్రజల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా మేము కూడా మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని తెలియజేస్తూ తమరికి సమ్మె నోటీస్ ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో జుక్కల్ మండల అధ్యక్షులు గోవింద్, కార్యదర్శి అషఖాన్, జుక్కల్ టౌన్ అధ్యక్షులు విరయ్య , కార్యదర్శి మధు, వివిధ గ్రామపంచాయతీ కార్మికులు సంజు, మారుతీ, పండరి, దౌలజీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మన ప్రగతి న్యూస్/మేడిపెల్లి:

ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కూనరపు లక్ష్మిల కు 35000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు అందజేశారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని లబ్ధిదారు, వారి కుటుంబం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కు సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కెం జలంధర్ గౌడ్,ఎదులాపురం వేణు,చిట్యాలా రాజేష్, ముస్కెం క్రాంతి కుమార్, సూధబోయిన రాజేష్, ముస్కెం నారాయణ, దుంపల శ్రీనాథ్,జక్కుల రాజేష్ యాదవ్,ఎండీ అన్వార్, కుంటా నారాయణ,పాకాళ్ళ శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కేంద్రానికి చెందిన రాపోలు ఉపేందర్ అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బూరుగు లక్ష్మమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బమ్మెర గ్రామ వాసికి అరుదైన గౌరవం

- సామాజిక కవి భుజేందర్‌కు కవి రత్న అవార్డు

జాతీయ ప్రతిభా పురస్కారం



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజేందర్ కుఆంధ్రప్రదేశ్ లో అరుదైన గౌరవ లభించింది. ఈ నెల10,11న ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు ఘనంగా రెండు రోజులపాటు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజే%శీ%దర్ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొని శ్రీశ్రీ జోహార్లు అందుకో అనే శీర్షికతో కవితా గానం చేశారు. భుజేందర్ తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సంప్రదాయాలు, తెలుగు కళల పరిరక్షణకు, అభివృద్ధికి సామాజిక సేవ సాహిత్య రంగానికి చేస్తున్న సేవలను గుర్తించి కవిరత్న జాతీయ అవార్డును శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్, భాజపా ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి హారిక, శ్రీశ్రీ కళావేదిక జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి, జాతీయ ఉపాధ్యక్షురాలు చిట్టే లలిత, చేతుల మీదుగా కవి రత్న అవార్డు జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. జాతీయ ప్రతిభా పురస్కారం కవి రత్న అవార్డు అందుకున్న భుజంధర్ ను జనగామ జిల్లాలోని కవులు కళాకారులు సాహిత్య అభిమానులు బమ్మెర గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాన్యపు భుజేద%శీ%ర్ చేస్తున్న సామాజిక సేవా, సాహిత్య సేవను గుర్తించి కవి రత్న అవార్డును జాతీయ ప్రతిభా పురస్కారం ను అందజేసిన శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు భుజేద%శీ%ర్ ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా నెట్ బాల్ జట్టు ఎంపిక




మన ప్రగతి న్యూస్/కేసముద్రం :

జనగాం జిల్లాల్లో ఈనెల 15 నుండి 18 వరకు నిర్వహించనున్న నెట్ బాల్ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనబోయే మహబూబాబాద్ జిల్లా జట్టును ఈనెల 13వ తేదీన జెడిపిహెచ్ఎస్ కల్వలలో ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,వేం. వాసుదేవ రెడ్డి, తుమ్మ.సురేష్ కుమార్, ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ పోటీలకు ఈనెల 1 తారీకు నుండి క్రీడాకారులుజెడ్పిహెచ్ఎస్కల్వలలోశిక్షణపొందుతున్నారని తెలిపారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

మండలంలోని వావిలాల గ్రామంలో అనపర్తి యకయ్య, అనపర్తి లక్ష్మీ, దొంగరి అశోక్, అదే విధంగా చెన్నూరు గ్రామంలో బన్నపాక కొండయ్య, బన్నపాక ఉప్పలయ్య, మంచుప్పల గ్రామంలో కూజారా వీరయ్య, కక్కర్ల లచమ్మ కుటుంబాలను మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి కలిసి సమస్యలు తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.శాసన సభ్యురాలు వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ,మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మొలుగూరి యాకయ్య గౌడ్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, గాదపాక భాస్కర్, వీరమనేని యకాంతారావు, ఎండి మదర్,మాదాస్ హరీష్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



మనప్రగతి న్యూస్/జగదేవపూర్ ప్రతినిధి

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని దౌలపూర్ గ్రామానికి చెందిన బాబు వారం రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మంగళవారం బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబానికి ?10,000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి,గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ భాస్కర్,గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు, సిద్ధులు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్ శిబిరాన్ని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సైదయ్య సందర్శించారు.




మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, ఏన్కూర్‌లో ఈ నెల 10వ తేదీ నుంచి విద్యార్థుల కోసం ఉచిత సమ్మర్ కోచింగ్ శిబిరం ప్రారంభమైంది. స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ క్రాఫ్ట్, డ్యాన్స్, యోగా వంటి విభాగాల్లో శిక్షణ అందిస్తున్న ఈ శిబిరాన్ని ఏన్కూర్ జెడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ సైదయ్య మంగళవారం యోగా క్లాస్ లో పాల్గొని. సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలకు అలవాటు పడకుండా ఇలాంటి ఉపయోగకరమైన శిక్షణ శిబిరాలకు హాజరు కావడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసాన్ని పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇన్‌చార్జ్, టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, యోగ శిక్షకులు రవికుమార్, ఆర్ట్ టీచర్ శివకుమార్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ నరసింహారావు, క్రాఫ్ట్ టీచర్ రాఘవరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మారమ్మ అమ్మవారిని దర్శించుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయండి

- ఏఐసీటియూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న




మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ లోని కేసముద్రం విలేజి లలో ఐకెపి సెంటర్లలో పనిచేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె ను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం,అసంఘటిత రంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆయన కోరారు. పలుస సంపత్,కంకల శ్రీనివాస్,అంకిరెడ్డి వీరన్న,కుండే బీరయ్య,నూకల వెంకన్న,బిజీగా హేమలత,డోనీకానీ రాజు,కొమ్ము అనిల్,ఎన్ రాజు,యాదగిరి,కొమ్ము నగేష్,యాకయ్య,సంతోషి, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపి వైద్యుడికి తీవ్ర గాయాలు






మన ప్రగతి న్యూస్/ పినపాక నియోజక ప్రతినిధి:

కరకగూడెం మండలం నుంచి అనంతరం వైపుగా వెళుతున్న చొప్పాల గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు గిద్దె క్రిష్ణ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మోతే గ్రామ శివారులో గేదె సడన్గా అడ్డు రావడంతో బైక్ పై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో. స్థానికులు గుర్తించి వెంటనే108 వాహనం కు సమాచారం అందించారు. ఇంతలో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కరకగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆర్ఎంపి వైద్యుడికి ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

జిల్లా ప్రగతి
RNI-TEL/2014/56375
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
14.05.2025

## ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లవుడ్యాను..

# సిబిఐ అన్యాయంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం

**గిరిజన సంక్షేమ సంఘం యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్**



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:
జీవన్ లాల్ పనిచేసినటువంటి ఆఫీసులలో విచారిస్తే ఆయన యొక్క పని విధానం ఒక డైనమిక్ ఆఫీసర్ అని ప్రతి ఒక్కరు మెచ్చుకుంటారు అటువంటి డైనమిక్ ఆఫీసర్ లేనిపోని కేసులో ఇరికించటం బాధాకరం..అనేక గిరిజన ప్రాంతాల్లో తన సొంత డబ్బులతో అభివృద్ధి చేసిన వ్యక్తి...యువతకు విద్యారంగంలో మరియు క్రీడరంగంలో గాని ఆదర్శంగా ఉంటూ ఆర్థిక సాయం చేసి తోడుగా ఉన్న నేత జీవన్ లాల్ సుప్రీంకోర్టు ఈ మధ్యనే రిజర్వేషన్ల పై ఇచ్చిన రూలింగ్ ని చూస్తే ఎస్సీ ఎస్టీ వర్గాలు బాగుపడ టం గానీ ఉన్నత స్థానాలు పొందడం గానీ వారికి నచ్చటం లేదని క్లియర్ గా తెలుస్తుంది.అందులో భాగంగానే సిబిఐ జీవన్ లాల్ పై కేసు నమోదు చేశారు..అనే అనుమానం ఈ రోజు బంజారా సామాజిక వర్గానికి అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ మధ్య ఇరిగేషన్ శాఖలో ఉన్నతమైన పోస్టులో ఉన్నటువంటి హరిరామ్ ఈ ఎన్ సి ని కూడా కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అతనిపై ఏసీబీ దాడి చేసి అరెస్టు చేయడం అన్యాయం, కాళేశ్వ రం ప్రాజెక్టులో డైరెక్టర్గా పని చేసినటువంటి అధికారులను కాకుండా హరి రామ్ ని అరెస్టు చేయటం ఎంతవరకు సమంజసమో ఏసీబీ అధికారులు కానీ ప్రభుత్వం గానీ ఆలోచించాలి. అంతకు ముందు కేరళ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి లక్ష్మణ్ నాయక్ ఐ జి పై కూడా లేని పోని ఆరోపణలు చేస్తూ ఆయనపై కూడా కేసులు నమోదు చేయడాన్ని సమాజం లోని ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారు. వీరితోపాటు ప్రతి ఆఫీసులో ప్రతి రాష్ట్రంలో మన సామాజిక వర్గానికి చెందిన అధికారులపై లేనిపోని కేసులు పెట్టుకుంటూ ఆరోపణలు చేస్తూ అన్యాయానికి గురిచేస్తున్న విషయం ప్రతి ఒక్కరం గమనిస్తు ఉన్నాం.మన అధికారులపై ఈ విధంగా లేనిపోని ఆరోపణలు చేస్తూ అన్యాయానికి గురిచేసి వారిని అరెస్టు చేయడాన్ని మనం ఎన్ని రోజులు చూస్తూ ఊరు కుందాం... జాతి మేధావుల్లారా ఉద్యమ నాయకులారా.. మేల్కొనండిజాతిని ఏకం చేయండి మనందరం ఏకమై,మనపై జరుగుతున్న దాడిని,మనకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొందాం.. అని సందర్భంగా తెలిపారు

## కార్మిక వర్గాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తథ్యం

- చలమాల విఠల్ రావు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి.
- మే 20 వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చెయ్యండి...
- అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల పిలుపు.




మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.
స్థానిక సత్తుపల్లి అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి స్కూల్ నందు సమ్మె జయప్రదం కొరకు కోలికపోగు సర్వేశ్వర రావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు , ఏఐటీయూసీ నాయకులు నిమ్మ కోడి రామకృష్ణ టీ యు సి ఐ నాయకులు శరత్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చలమాల విట్టల్ రావు , మాట్లాడుతూ కార్మిక ,కర్షక , విద్యార్థి, నిరుద్యోగ యువత, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కారం, మూడు వ్యవసాయ నల్ల చట్టాల, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సారవత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. అఖిలపక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 11 సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలనుపరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని,అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయి,నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని,హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచీ 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయిని,2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2014- 2019, 2019-2024 కాలంలో పెట్టుబడిదారుల రుణాలను 14 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసిందన్నారు. అందులో ఒక ఎస్బిఐ నుంచే 1, 87,000 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు . 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని,ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని ఆయన తెలిపారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారిందన్నారు. భారత రాజ్యాంగం లో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ నాలుగు అగ్రకులాల ఆధిపత్యాయాన్ని చలాయించుకోవడానికి చాతూర్ వర్ణ వ్యవస్థను అమలులోకి తెచ్చి అంటరానితనాన్ని పెంచి పోషించాలని కుట్రలో భాగంగా హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను బిజెపి రూపంలో ముందుకు తీసుకెళ్తుందని వారు విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి మతతత్త్వ శక్తులు ఎప్పుడు మతం పేరుతో దేశ సమగ్రత దెబ్బతింటుందంటూ అబద్దాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, సిఐటియు నాయకులు మట్టపర్తి సత్యనారాయణ ఎస్కే వలి , సైదా, ఆటో యూనియన్ నాయకులు యాకోబ్, మస్తాన్, రవి, ప్రవేట్ స్కూల్ బస్ డ్రైవర్ యూనియన్ నాయకులు రాము సత్యనారాయణ, భాస్కర్, జాను, హరిబాబు, ఏఐటిసి జిల్లానాయకులు సింగ్ నరసింహారావు, రామకృష్ణ , ఏబు, మధ్యాహ్నం భోజన కార్మికులు సంధ్య కుమారి,లక్ష్మీ టి యు సి ఐ నాయకులు వెంకట్ రెడ్డి, శరత్, కుమార్ నాగేశ్వరావు రమేష్ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్ల చెక్కులకు ఎమ్మెల్యే సానుకూల స్పందన



మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండలంలోని సోమార్పేట్, రుద్రారం మల్లాయి పల్లి గ్రామాలకు చెందిన డబల్ బెడురూమ్ లబ్ధిదారులు గత ప్రభుత్వంలో గత ప్రభుత్వం చేసిన మోసాలకు వారికి డబల్ బెడ్ రూమ్ లు కట్టుకున్న తర్వాత వారికి డబ్బులు రాకపోవడంతో లబ్ధిదారులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ చేస్తున్న పనితీరును చూసి లబ్ధిదారుల డబుల్ బెడ్ రూమ్ మదన్ మోహన్ తోనే సాధ్యమవుతుంది అని తెలుసుకొని మంగళవారం రోజు మదన్ మోహన్ ని కలిసి వేడుకోవడం జరిగింది దానికి శాసనసభ్యులు మధురమోహన్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే అక్కడి నుంచి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వీరికి తప్పకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల చెక్కులు వచ్చేలా చేయాలనీ చెబుతు పార్టీలకు సంబంధం లేకుండా మదర్ మోహన్ చేస్తున్న సేవలను ఎల్లారెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజలందరూ కూడా చూసి చాలా సంతోషపడుతూ ఇలాంటి నాయకులను ఎక్కడ కూడా ఇలాంటి నాయకులను చూడలేము గత 30 సంవత్సరాల కాలంలో కూడా ఇలాంటి నాయకులను మేము మొట్టమొదటిసారిగా చూస్తున్నామని చెప్పేసి వారు చెబుతూ ఈరోజు చాలా సంతోషంతో వారు వారి హైదరాబాదు నివాసంలో వారిని కలిసిన తర్వాత మరి చాలా సంతోష పడ్డారు మూడు గ్రామాల ప్రజలు వారు మదన్ మోహన్ కి ధన్యవాదాలు చెప్పడం జరిగింది

## కళాశాలలో సైన్స్ అధ్యాపకుల భర్తీపై ఎమ్మెల్యేకు వినతి.....



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు :
ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ సెక్షన్ లో అధ్యాపకుల భర్తీ చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా సైన్స్ సంబంధించిన అధ్యాపకుల కొరత ఉందని విద్యార్థుల సౌకర్యార్థం సైన్స్ అధ్యాపకుల భర్తీని చేపట్టాలని ఆయన కోరారు దీనికి ఎమ్మెల్యే స్పందించి సైన్స్ ఆధ్యాపకుల భర్తీకి చర్యలు తీసుకుంటామని కళాశాల ప్రిన్సిపాల్ కి హామీ ఇచ్చారు ఆత్మకూరు జూనియర్ కళాశాలలో ప్రతి ఏటా విద్యార్థుల శాతం పెరగడంతో పాటు పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు రాణిస్తున్నారని మంచి ర్యాంకులు సాధిస్తున్నారని ఆయన తెలియజేశారు.

## భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ..



మన ప్రగతి న్యూస్/ పరకాల:
పరకాల మండలం మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్ ఆధ్వర్యంలో.. మంగళవారం ఆలయంలో మల్లక్కపేట గ్రామానికి చెందిన బొజ్జం కవిత - కిషన్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాల ధారణ స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేశారు. దీక్షా స్వాములచే ఆలయ ప్రాంగణం శ్రీరామ నామంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఈఓ వెంకటయ్య, ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాధా చార్యులు, డైరెక్టర్స్ దొమ్మటి శంకరయ్య, మరియు నిట్టె బాలరాజు, బొజ్జం రాజేందర్, నల్ల విష్ణువర్ధన్ రెడ్డి మరియు దీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం



మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన నరిగే సంధ్యారాణి కి 30000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వారితోపాటు బిఆర్ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో బడిబాట

- ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులకు పిలుపు




మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్ :



ఏన్కూరు మండలంలోని అంబేద్కర్ నగర్‌లో మంగళవారం బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఏన్కూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే. సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉచిత సదుపాయాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ సైదయ్య, పాఠశాలలో ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నందున, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రూపశిల్పులుగా పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రాఘవరావు, పుల్లయ్య, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మనప్రగతి న్యూస్/ మంగపేట:
మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన బొడ్డు నాగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం గ్రామానికి చెందిన హమాలి యూనియన్ సభ్యులు నాగేష్ కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు మాల్యాల రవీందర్, గొడిశాల బాబు, గొడిశాల యాకుబ్, పగిడిపల్లి బాబు, మాల్యాల నరేష్, వేల్పుల శ్రావణ్, గొడిశాల వినయ్, గొడిశాల రఘు, ఎండి సోని, బత్తిని రాకేష్, సురేష్, రవి, ఎండి పాషా, ముత్తయ్య, ప్రేమదాస్, వరుణ్, చరణ్, రంజిత్, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :
తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు వేదిక చలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఈనెల 25న పాలకుర్తిలో నిర్వహించనున్న నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారులు కోరుతు మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి కరపత్రం అందజేసి సదస్సుకు ఆహ్వానించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ సంఘం పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్, జనగామ జిల్లా కన్వీనర్ పొలాస సోమయ్య, మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సింగారపు దీపక్, గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
14.05.2025

# అంబలి సేవకు రజతోత్సవ కిరీటం

- ఎమ్మెల్యే చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం
- నిర్వాహకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



మన ప్రగతి న్యూస్ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలో ప్రతి వేసవికాలంలో ప్రజల కోసం నిర్వహించబడుతున్న ఉచిత అంబలి కేంద్రం ఈ ఏడాది 25వ ఏటకు అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం సిల్వర్ జూబ్లీగా జరుపుకుంటోంది. ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఘనంగా ప్రారంభించారు. ఈ అంబలి కేంద్రం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రజలకు సేవలందిస్తోంది. ప్రజాసేవ పట్ల అంకితభావంతో, రాజకీయ ప్రేరణను మించిన మానవతా విలువలతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం వేలాది మందికి వేసవి కాలంలో ఉపశమనం కలిగిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, కుడుముల సత్యనారాయణ గారు ప్రజల కోసం చేస్తున్న సేవ అభినందనీయం. ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి,అని అన్నారు. అంబలి కేంద్రం ద్వారా రోజూ వేలాది మంది కూలీలు, పేదలు, రాహదారి ప్రయాణికులు తమ దాహాన్ని శాంతించుకుంటున్నారు. ఆరోగ్యకరమైన తాగునీరు, పోషకమైన అంబలి అందిస్తూ సమాజంతో మమేకమవుతున్న ఈ కార్యక్రమం మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, వీరితో పాటు పలువురు ఎల్లారెడ్డి మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మహిళా అధ్యక్షులు, పట్టణ వాసులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల కష్టాలు గుర్తించిన జననేత 'ఆళ్ల గురుప్రసాద రావు'

- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం పరితపించిన 'గురు'
- పార్టీ విస్తరణకు గురుప్రసాద్ చేసిన కృషి మరువలేనిది
- నేటి తరానికి గురుప్రసాదరావు ఆదర్శం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :

కొత్తగూడెం పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అల్లా గురుప్రసాద రావు జననేతగా ఖ్యాతిపొందారని అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు ప్రముఖ న్యాయవాది కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో లయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది తొలుత సిపిఐ నాయకులు వివిధ రాజకీయపక్షాల నాయకులు న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు అనునిత్యం పేదల అభ్యున్నతి సంక్షేమం కోసం పరితపించేవాడని ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదలకు న్యాయ సేవలందించాడని అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మిరియాల రంగయ్య సరెడ్డి పుల్లారెడ్డి ఎస్ డి సలీం కల్లూరి వెంకటేశ్వర్ రావు నరాటి ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ కమటం వెంకటేశ్వరావు సలిగంటి శ్రీనివాస్ చంద్రగిరి శ్రీనివాస్ రేసు ఎల్లయ్య జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి భూక్యా దస్రు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఆడుసుమల్లి సాయిబాబా కందుల భాస్కర్ కె జమలయ్య యూసుఫ్ పద్మజ రత్నకుమారి ధనలక్ష్మి ఫహీం ఖాన్ నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు కంచర్ల చంద్రశేఖర్ కోనేరు చిన్ని తూము చౌదరి దయానంద్ మద్దెల శివకుమార్ సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్ కుటుంబ సభ్యులు కుమార్తె అరుణ పి రాధాక్రిష్ణ మూర్తి న్యాయవాదులు పాల్గొన్నారు

# నాగయ్య పల్లె చెరువులో మట్టి దొంగలు

- అక్రమంగా మట్టి మొరం తరలింపు
- మత్తడికి అడ్డుగా చెరువు కట్ట తిరిగే విధంగా అక్రమ రోడ్డు నిర్మాణం
- చోద్యం చూస్తున్న రెవిన్యూ, ఇరిగేషన్,పోలీస్ అధికారులు
- డిబీఎఫ్ ఆధ్వర్యంలో మట్టి దొంగలపై ఫిర్యాదు
- అక్రమార్కులపై చర్య తీసుకోవాలని డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్
- వెంటనే స్పందించిన అధికారులు పనులు నిలిపివేత,అక్రమ రోడ్డు నిర్మాణం తొలగింపు



మన ప్రగతి న్యూస్/ఆత్మకూరు:

ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన నాగయ్య పల్లె చెరువులో గత కొన్ని రోజులుగా ప్రైవేటు వ్యక్తులు మట్టి దొంగలుగా అవతారం ఎత్తి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుమట్టిని,మోరాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఎస్సీ,,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిబీఎఫ్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం రెవెన్యూ, ఇరిగేషన్,పోలీస్ శాఖల అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో డిబీఎఫ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నాగయ్యపల్లె చెరువు వద్ద ధర్నా చేసి జెసిపిని మట్టి తవ్వకాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణి లకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఘటన స్థలికి చేరుకున్న తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎస్సై తిరుపతి,ఆర్ఐ జ్యోతి, ఇరిగేషన్ సిబ్బంది రాజ, రెవిన్యూ సిబ్బంది తాళ్ల రవి తదితరులు చెరువు తవ్వకపు మట్టి పనులను ఆపి వేయించారు. మత్తడికి అడ్డుగా పోసిన రోడ్డును తొలగించి అక్రమార్కులపై చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుండాల క్రాంతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు గుండాల నగేష్,మాజీ ఉపసర్పంచ్ పోగుల సుగునాకర్, డిబీఎఫ్ నాయకులు గిన్నారపు ప్రసంగి, మాదాసి రాజు, గిన్నారపు మస్తాన్, మాదాసి సూరయ్య,మాదాసి బిక్షపతి, గుండాల లక్ష్మి,మాదాసి కొమరమ్మ,మాదాసి సరోజన తదితరులు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



మన ప్రగతి న్యూస్ ములకలపల్లి

ములకలపల్లి మండలం లో రాచన్నగూడెం పంచాయతి పాతజిన్నెలగుడెం గ్రామంలో అంజనీయ స్వామి నాభీశిల బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి అమ్మవారు సమేత పోతురాజు స్వామీ అమ్మవారి స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ భాగంగా యాగాహోమాల పూజ కార్యక్రమాలు ఈ రోజు మొదటి రోజు పూజ కార్యక్రమాలు ప్రారంభమైనా యీ గ్రామ ప్రజలు అందరు సుఖసంతోషాలతో సర్వేజనసుఖినో భవంతు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా వర్ధిల్లాలని ఈ మూడు రోజుల పాటు జరిగే విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవపూజ కార్యక్రమలోగ్రామ ఆడబిడ్డలు దంపతులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు అందరు విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమాలు పాల్గొనాలని ఉత్సవ కమిటీ సభ్యులు మీడియంరాము గ్రామ పెద్దలు మీడియంఎల్లయ్య సోయాం నరసింహ రావు కిసరీ బాబూరావు మీడియంగోపాలరావు గ్రామస్తులను కోరేరుగ్రామాల్లోని మహిళలు యువకులు తదితరులు ఈ పూజ కార్య క్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల్లో కొనసాగుతున్న వాల్మీకి గ్రామ కమిటీల ఎన్నికలు

- ముఖ్య అతిథులు జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహులు



మన ప్రగతి న్యూస్ /నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని ఆ యా గ్రామాల్లో మంగళవారం నాలుగవ రోజు వాల్మీకి నూతన కార్యవర్గాల ఎన్నికలు కొనసాగుతున్నాయి. ముఖ్య అతిథులుగా జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు గడ్డం నరసింహ పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్. నర్వ మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు కావలి అయ్యన్న ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతున్నాయి. జంగం రెడ్డి పల్లె వాల్మీకి గ్రామ కమిటీ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ మెట్ల భగవంతు. మాజీ సర్పంచ్ బి రాములు తోపాటు ఇదేవిధంగా లక్కరు దొడ్డి గ్రామం వాల్మీకి సంఘం అధ్యక్షులుగా తిరుపతయ్య. నాగిరెడ్డి పల్లె గ్రామ వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ వెంకటయ్య అధ్యక్షులుగా జంగిటి చిన్న ఆంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటయ్య కె రాములు మార్కు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల వాల్మీకి సంఘ నాయకులు పెద్దలు పాల్గొన్నారు

# సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ నందు 75 లక్షలు తో అభివృద్ధి కార్యక్రమాలు.

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. మట్టా. రాగమయి దయానంద్, డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్.



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి పట్టణం– వేంసూరు రోడ్– నీలాద్రి అర్బన్ పార్క్ సత్తుపల్లి నందు 75 లక్షలు తో బోటింగ్, లైబ్రరీ, ఆర్ ఓ,ప్లాంట్ ఎన్ ఐ ఎఫ్ మిషన్ %ఽ% చైన్ లింక్ పెన్సింగ్ మరియు యోగ షెడ్ కు శంకుస్థాపనలు చేసిన ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ ఎస్ భీమా నాయక్,ఐ ఎఫ్ ఎస్ సిద్దార్థ్ విక్రమ్ సింగ్,ఎస్ ఎఫ్ ఎస్ మంజుల,ఖమ్మం %ఽ% సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి సింగరేణి పి ఓ, కిష్టారం ఓ సి పి ఓ, సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,పింగళి సామియేలు సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఏన్కూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 8 మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

- మే 15 నుంచి ఏన్కూరులో ఘనంగా ప్రారంభం కానుంది

మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:




ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని ఏన్కూరు గ్రామంలో ఏన్కూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 8 మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మే 15 గురువారం నుంచి ఘనంగా ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ఏన్కూరు గ్రామంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో జరగనుంది. ఏన్కూరు, కొణిజర్ల, కారేపల్లి, కామేపల్లి, తల్లాడ, వైరా, జూలూరుపాడు, చంద్రుగొండ మండలాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. ఆసక్తిగల జట్లు నమోదు చేసుకోవాలని ఆహ్వానంటోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఎంట్రీ ఫీజు రూ. 1000/–గా నిర్ణయించబడింది. జట్లు తమ ఎంట్రీలను మే 14, రాత్రి 9 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఆకర్షణీయ బహుమతులు టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయ నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నారు. పూర్తి వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ 9652413519, 9666118620, 9063991501, 6303149068.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు డా. మట్టా. దయానంద్ విజయ్ కుమార్

మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

నాగుపల్లి గ్రామం – నాగుపల్లి గ్రామం లో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి గుడి లో నిన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరిగిన సందర్భంగా శ్రీ లక్ష్మి నారాయణ స్వామి గుడి లో మరియు శ్రీ నాగ లింగేశ్వర స్వామి గుడి లో పూజా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. నాగుపల్లి ఆలయ కమిటీ మరియు నాగుపల్లి గ్రామ పెద్దలు, భక్తులు డాక్టర్ మట్టా దయానంద్ ని సన్మానించారు. అనంతరం నాగుపల్లి గ్రామం లో పెద్దలు కందిమళ్ళ లక్ష్మి నారాయణ నివాసం లో కందిమళ్ళ కుటుంబ సభ్యులను మరియు గ్రామస్తులను కలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.



మన ప్రగతి
RNI-TEL/2014/56375
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక

బుధవారం
14.05.2025

# సత్తుపల్లి సింగరేణి జి.ఎం ఆఫీస్‌కు మోక్షం ఎప్పుడు ?

- సి అండ్ ఎండి బలరాం
- సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని హామీ...
- నిర్మాణం పూర్తయిన ప్రారంభించని యాజమాన్యం..
- సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి...



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో సింగరేణి సంస్థ 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారుగా 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడంపై అనేక ఇబ్బందులు పడుతున్నారు.సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆఫీస్ పనుల నిమిత్తం ఏ చిన్న పనికి అయినా కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళవలసి వస్తుంది అని సింగరేణి ఉద్యోగస్తులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం ఆఫీస్ నిర్మించాలని కోరాటంతో ఎట్టకేలకు ఉద్యోగస్తుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్ నెల 16వ తారీఖున సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సింగరేణి సంస్థ సుమారు మూడు సంవత్సరాల క్రితం జి.ఎం ఆఫీస్ శంకుస్థాపన చేశారు. జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఉద్యోగులతో మాట్లాడారు.అయినప్పటికీ స్థానిక అధికారులు చొరవ తీసుకోలేకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.సత్తుపల్లి ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకు డ్యూటీల కు వెళ్లకుండా సుమారు 80 కిలో మీటర్లు కొత్తగూడెం వెళ్తున్నారు.సత్తుపల్లి నుండి సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతున్నప్పటికీ స్వయంగా సి అండ్ ఎండి బలరాం సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యంలో సింహ భాగం బొగ్గు ఉత్పత్తి సత్తుపల్లి నుండే సాధిస్తున్నారని ఉద్యోగులను అభినందించారు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లి ముందు స్థానంలో ఉండటానికి కారణమైన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్న సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదు.సత్తుపల్లిలో ఉద్యోగులు నివసించుటకు కోటర్స్ నిర్మాణాలు చేపట్టి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్న మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల పి.వి.ఎన్ కాలనీలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఉద్యోగులు , కార్మిక సంఘ నాయకులు కాలనీకి భద్రత ఏర్పాట్లు చేపట్టాలని కోరినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఇలాంటి భద్రత కల్పించలేకపోవడంపై ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించబడతాయని కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ఏర్పడడం వల్ల సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి మరియు రవాణాలో తలమాణికంగా ఉన్నటువంటి సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలి.

# హాస్టల్ వెల్ఫేర్ అధికారి పోస్టులకు కౌన్సెలింగ్ ద్వారా భర్తీ



మనప్రగతి న్యూస్/ భద్రాచలం

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులకు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలలో, వసతి గృహాలలో భర్తీ చేసి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన చాంబర్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వారి ఉత్తర్వుల ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం 07, ఖమ్మం 02, మహబూబాబాద్ 09, హనుమకొండ 05 జిల్లాలలో ఖాళీగా ఉన్న 23 పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందించిన అనంతరం పిఓ మాట్లాడుతూ నూతనంగా హాస్టల్ వెల్ఫేర్ అధికారులుగా బాధ్యతలు తీసుకుంటున్నందున సీనియర్ల సలహాలు తీసుకొని ఉద్యోగ ధర్మం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలలో పని చేస్తున్నందున చిన్న పిల్లల పట్ల చాలా బాధ్యతగా ఉండాలని, బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలలకు వసతి గృహాలకు సరఫరా అయ్యే సరుకుల విషయములో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, 24 గంటలు మీరు పని చేసే ఇన్స్టిట్యూషన్లలో ఉండాలని, స్థానికత తప్పనిసరిగా పాటించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎవరైనా పిల్లలు అనారోగ్యానికి గురి అయితే పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి వెంటనే వారిని దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో జాయిన్ చేసి వైద్య పరీక్షలు చేయించాలని, అనధికారికంగా ఎవరు సెలవులు పెట్టకూడదని, పిల్లల సంరక్షణ పట్ల అశ్రద్ధ చూపిన హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతున్నందున ఉద్యోగ ధర్మం అనేది చాలా బాధ్యతగా చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. జిల్లాల వారీగా అభ్యర్థులను ఖమ్మం జిల్లాలో ఎస్ టి బి హెచ్ మధిర నాగేంద్రబాబు, ఎస్ టి జి హెచ్ మధిర సౌజన్య, హనుమకొండ జిల్లాలో ఎస్ టి బి హెచ్(బి) హనుమకొండ సత్యనారాయణ, ఎస్ టి బి %%హెచ్ వంగర బ్రహ్మచారి, ఎస్ టి బి హెచ్ (ఏ) హనుమకొండ శ్రీనివాస్, పీఎంహెచ్ గర్ల్స్ జులై వాడ వరంగల్ మమత, ఎస్ టి బి హెచ్ పరకాల కృష్ణ మోహన్ రాజు, మహబూబాబాద్ జిల్లాలో డి ఎ హెచ్ బాలికలు కొత్తగూడ అనూష, డి ఎ హెచ్ బాలురు తొర్రూరు సత్యనారాయణ, ఎస్ టి బి హెచ్ జామున్లపల్లి సతీష్, ఎస్ టి బి హెచ్ మహబూబాబాద్ లక్ష్మీ నరసయ్య, ఎస్ టి బి హెచ్ మరిపెడ రమేష్ కుమార్, ఎస్ టి బి హెచ్ తొర్రూరు కృష్ణస్వామి, ఎస్ టి బి హెచ్ ఓట్లవాడ శ్రీకాంత్, పీఎంహెచ్ బాలికలు కేసముద్రం రాజు, డి ఎ హెచ్ బాలికలు తొర్రూరు సుమలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పి ఎం హెచ్ బాలురు మణుగూరు శివ నాగ సాయి ప్రసాద్, పి ఎమ్ హెచ్ బాలురు గుండాల చింత రాకేష్, ఎస్ టి జి హెచ్ గుండాల చందన, ఎస్ టి జి హెచ్ కొత్తగూడెం ఉప్పలమ్మ, ఎస్ టి బి హెచ్ మణుగూరు రాజు, ఎస్ టి బి హెచ్ దుమ్ముగూడెం విజయవర్ధన్, ఎస్ టి బి హెచ్ చర్ల సర్వర్ లను నియామకం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోడిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, హెచ్ డబ్ల్యూ ఓ లు తదితరులు పాల్గొన్నారు.





# ఎంఎల్ఎస్ పాయింట్ లోని సివిల్ సప్లై కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ కు వినతి
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

కేసముద్రం మండల కేంద్రంలో గల సివిల్ సప్లై కార్మికుల ఎంఎల్ఎస్ పాయింట్ లోని సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లై ఆఫీస్ వద్ద సివిల్ సప్లై జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ కుమార్ కి సమస్యను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి వివరించారు..ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కాంట్రాక్టర్ వారికి రావలసిన డబ్బులను తగ్గించే ప్రయత్నం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడన్నారు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు.. జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నారు సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పనిచేసే పాయింట్ల వద్ద అన్ని వసతులు కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకొని కృషి చేయాలని అన్నారు..ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు.. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, వంకాయలపాటి జక్కరయ్య, చొప్పరి శేఖర్,మంద భాస్కర్, పెరుగు కుమార్,వెలుగు శ్రవణ్,రాజబోయిన శ్రీను, బానోతు రాజు,ధారావత్ బిచ్చు పాల్గొన్నారు

# చలివేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. మట్టా. రాగమయి దయానంద్



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి పట్టణం – సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో " చలి వేంద్రం " ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి సామియేలు,సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పట్టణ ప్రజలు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నను రాజును చేయడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

- రైతులను ఇబ్బంది పెట్టాలి అని చూస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు
- ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్



మనప్రగతి న్యూస్/ మంగపేట:

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రైతన్నలను రాజును చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడం కోసమే అని ముఖ్యమంత్రి రేవంతన్న ఆలోచనలో భాగమే .గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న సందర్భంగా నుండి మన ఈ ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తూ ఎటువంటి కటింగులు లేకుండా రైతన్నలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వంలో ఈ దాలువా పంటల్లో కొందరు రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటా కు కటింగులు చేస్తున్నారు అని మా దృష్టికి వచ్చింది ఇటువంటి కటింగ్ లు లేకుండా రైతన్నలకు మేలు చేసే విధంగా రైస్ మిల్లర్లు సాయపడాలి అని తెలుపుతూ ఎవరైనా ఏ మిల్లు వారు అయినా కటింగ్ చేస్తే ములుగు కంట్రోల్ రూమ్ 9347416178 కు స్టేట్ కంట్రోల్ రూమ్ 1967/18004250033 కి ఫోన్ చేసి ఆ యొక్క మిల్లు పేరు తో కంప్లైంట్ ఇవ్వాలి అని తెలియజేస్తూ ఎవరైనా సరే ఎంతటి వాళ్లు అయినా సరే పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టి కి తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలియజేశారు.

# భారత ప్రభుత్వ నీతి ఇదే మన సనాతన ధర్మం!



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను మట్టికరిపిస్తూ చల్లని కాశ్మీర్ మంచు కొండల నుండి రాజస్థాన్ థార్ ఎడారోల దాకా పాకిస్తాన్ ఉగ్రవాద దాడులను సమర్ధంగా తిప్పి కొట్టిన భారత సేనలు ప్రపంచానికి భారత్ సత్త చాటి అదే సమయంలో భారత ప్రభుత్వం ప్రజలు శాంతికాముకులని దేశ రక్షణతో పాటు ప్రజల ప్రాణాలు కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందని యుద్ధాన్ని ఆపివేయడం మన యొక్క నీతి దేశం పట్ల ఉన్న ప్రేమను చాటి చెప్పింది. యుద్ధం అంటే ఇరువైపుల నష్టాలని గుర్తించిన భారత్ వివిధ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కూడా కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయింది. రష్యా ఉక్రెయిన్ పై సంవత్సరాలు యుద్ధంచేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోతోంది.భారత్ మాత్రం పాకిస్తాన్ మీద నిమిషాలు ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్ ని అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్ లోకి తెచ్చింది కాళ్ల బేరానికి వచ్చేటట్లు చేసింది.ఇదే మన భారతదేశ యుద్ధానికి,సనాతన ధర్మం.యుద్ధ తంత్రం తెలిసిన ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ కుమార్ డోవెల్ –మరియు వారి టీం..కి త్రివిధ దళాల నుండి కదం తొక్కించిన వ్యోమిక సింగ్, మరియు సోఫియాఖురేషి, విక్రమ్ మిశ్రీకి అభినందనలు . యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నును ముఖ్య నగరాలలో దాడులు చేసిన త్రివిధ దళాలకు అశేష భారతావని తరపున కృతజ్ఞత అభినందనలు . రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలి అన్న రాజనీతి తెలిసి ఉండాలి ప్రపంచానికి తన దేశం యొక్క శక్తి సామర్థ్యాలను చూపించి మెప్పించిన గొప్ప మానవతావాది మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను దిగజార్చకుండా తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలి. పైవన్నీ తెలిసి ఆమోదింపజేసే చేసి ప్రపంచానికి భారత్ సత్తా చాటిన,అపార రాజనీతిజ్ఞులు భారత ప్రధాన మంత్రివర్యులు మాన్యశ్రీ మన నరేంద్రమోడీకి ప్రత్యేక అభినందనలు.యుద్ధం ఎందుకు ఆపారని ప్రతిపక్షాలు, మరికొంత కూ హనా మేధావులు అక్కడక్కడ అనుమానాలు వ్యక్తం చేస్తున్న యుద్ధమనేది సంభవిస్తే ఎవరు గెలిచారు అన్నదానికంటే ఎవరి ఏ దేశానికి తక్కువ నష్టం జరిగింది అనేదే ప్రధానంగా ఉంటుంది. ఇప్పటివరకు పాకిస్తాన్ సైన్యం గాని ఉగ్రవాదులు గాని కేవలం భారత దేశపు సరిహద్దుల్లో మాత్రమే దాడికి ఎక్కించారు మరియు ఎక్కడ నష్టం వాటిల్ల లేదు. ఇలాంటి సమస్య వచ్చినప్పుడు చర్చలు దౌత్య మాత్రమే ప్రధాన అజెండాగా ఉండాలి తప్ప యుద్ధానికి ప్రాధాన్యత ఇవ్వకూడదు. ఎందుకంటే అమాయకులైన సైన్యం భారత ప్రజలు చనిపోయినప్పుడు వారి బాధ ఆ కుటుంబాలకు యావత్ భారతదేశాన్ని బాధిస్తుంది. రణం కంటే శాంతి చర్చలే మన దేశానికి సుభిక్షం. అంతేకాకుండా భారత్ యొక్క దమ్ము ధైర్యం, యుద్ధానికి సరిపడే శక్తి సామర్థ్యాలు, ఆయుధాలు దాన్ని వినియోగించే విధానం ప్రపంచం మొత్తం ఈ కొద్దీ రోజుల్లోనే తెలుసుకుంది మన యొక్క సత్తా ఏంది అనేది ప్రపంచ పౌరులకు అందరికీ అర్థమైంది. పాకిస్తాన్ డొల్లతనం కూడా బయటపడ్డది. కావున యుద్ధం నివారించడం పాలకుల యొక్క ప్రభుత్వం యొక్క మంచి నిర్ణయంగా చెప్పవచ్చును. భారతీయులు ఎవరితెరువు పోరని వారి దేశం జోలికి ఎవరొచ్చినా విడిచిపెట్టారని ఆపరేషన్ సింధూర్ సర్వగర్భంగా ప్రపంచానికి చాటి చెప్పింది అంతేకాకుండా కేవలం అమెరికా దేశం మధ్యవర్తిత్వం వహించింది పాకిస్తాన్ కు మాత్రమే భారతదేశాన్ని కాదు పాకిస్తాన్ నశిస్తే అమెరికాకు నష్టమని భావించిన ఆ దేశం అధ్యక్షుడు వారిని యుద్ధం వద్దనిభావించి ప్రపంచ పటంలో ఆ దేశం కనుమరుగు కాకుండా కాపాడుకున్నాడనేది యదార్థం.

విశ్లేషణ: కూ నూరు శ్రీనివాస్ గౌడ్

జిల్లా ప్రగతి
RNI-TEL/2014/56375
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక

బుధవారం
14.05.2025

## సరస్వతి పుష్కరాలలో వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమాలు



మన ప్రగతి న్యూస్/ కాళేశ్వరం:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సరస్వతి పుష్కరాలలో మే 15 నుండి 26 వరకు వైద్య ఆరోగ్య శాఖ తరుపున నిర్వహించే వైద్య ఆరోగ్య కార్యక్రమాల గురించి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారులు డాక్టర్ మధుసూదన్, భూపాల్ పల్లి, డాక్టర్ అప్పయ్య వరంగల్ ములుగు డాక్టర్ గోపాల్ రావు తో కలిసి పి హెచ్ సి ని సందర్శించి క్యాంప్స్ ఏర్పాట్లు, సిబ్బంది, ఔషదాలు,సిబ్బంది వసతి గురించి అడిగిక్షేత్ర స్థాయిలో క్యాంప్స్ జరిగే ప్రదేశాలనుపరిశీలించి వివరాలు సేకరించారు జిల్లా ఉప వైద్యాధి కారి డాక్టర్ శ్రీదేవి,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఉమాదేవి,ప్రమోద్,డాక్టర్ సందీప్ డి పి ఓ చిరంజీవి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ఎపిడోమలోజిస్ట్ భాష నాయక్, డి డి యం మధుబాబు, ప్రభాకర్ తదితరులు పుష్కరాల గురించి తెలుపుతూ కాళేశ్వరం పుష్కరాలలో 10 మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేస్తూ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు,పి హెచ్ సి మెయిన్ క్యాంపు ఇరవై బెడ్స్ అందుబాటులో ఉంచినట్లుఈ క్యాంపు లో ఇరవై మంది సిబ్బంది తొమ్మిది పేరెపరల్ క్యాంప్స్ లో ప్రతి షిఫ్ట్ లో ఆరుగురు సిబ్బంది వుండే విదంగా ఏర్పాటు చేసి నట్లు , ఈ మెడికల్ క్యాంప్స్ కు సరిపడ డాక్టర్స్ పారామెడికల్ సిబ్బంది ని డిప్యూటీ చేసినట్లు అన్ని రకాల వసతులు కలిపించే విదంగా ఏర్పాట్లు చేసున్నాట్లు తెలిపినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన ఉత్సవాలను జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి) బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు భోజన వితరణ చేయడం జరిగింది. అనంతరం పట్టణ బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లోని స్పందన అనాధా ఆశ్రమం లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ సంపత్ రావు చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకున్నాడని తెలిపారు. చదువుకునే రోజుల్లో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసి, అనంతరం బిజెపి పార్టీలో చేరి బిజెవైమ్ జమ్మికుంట మండల అధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేసాడని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడని , పార్టీ చెప్పిన పనిని బాధ్యతగా, క్రమశిక్షణతో నిర్వహించే వ్యక్తి సంపత్ రావు అని జీడి మల్లేష్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా వుండే నాయకుడు సంపత్ రావు అని,అతను ఎంతో మంది కార్యకర్తలకు స్ఫూర్తి అని కితాబిచ్చాడు. రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి, కార్యకర్తలకు మరింత సేవ చేసే విధంగా భగవంతుడు అండగా ఉండాలని మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీడి మలేష్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల సర్వపా, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, పత్తి జనార్ధన్ రెడ్డి, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, యం సాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువుల సంరక్షణ కేంద్రం ప్రారంభం



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిశువుల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,ఆసుపత్రి సుపరింటెంట్ శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అప్పుడే పుట్టిన బిడ్డను వద్దనుకునేవారు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన చెత్తకుప్పలలో పడవేయకుండా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉయాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాలు ఉండవని, ఊయాలలో వేసిన వారి పై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు 9490881098 నంబర్ కు సమాచారం ఇవ్వొచ్చని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమములో సంక్షేమ అధికారి సరస్వతి,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ చందు,ఆసుపత్రి సుపరింటెంట్ శ్రీకాంత్, సిడిపిఓ సుగుణ, డిసిపిఓ పర్వీన్, సూపర్వైజర్లు శాంతా, తిరుపతి ,రమేష్ ,సరళ ,రమేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి






మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని డాగ్ బంగ్లా నందు మంగళవారం రోజున తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కమిటీ సమావేశం మంద యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మరియు యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్,బీబీనగర్ మండల సిఐటియు కార్యదర్శి కందాడి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోడీ ఆధ్వర్యంలోనే బిజెపి ప్రభుత్వం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 చట్టాలను నాలుగు లేబర్ కోళ్లుగా మార్చి అమలుకు సిద్ధంగా పోతున్న బిజెపి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బీబీనగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొనాలని నాలుగు లేబర్ కోళ్ల అమలుకు వ్యతిరేకంగా 26 వేల కనీస వేతనం అమలు కోసం గ్రామపంచాయతీ కార్మికుల మెడకు ఉరితాలుగా మారిన మల్టీపర్ప సర్కార్ విధానం రద్దు కొరకు పంచాయతీ కార్మికులను పిఆర్సి పరిధిలోకి తీసుకురావడానికి జరిగే ఈ సమ్మెలో పంచాయతీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హాజరైన యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి మాట్లాడుతూ దేశ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోళ్ల అమలకు వ్యతిరేకంగా పంచాయతీ కార్మికులు పాల్గొనాలని 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సభలో మే 20న పాల్గొనాలని పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు మల్టీపర్పస్ సర్కార్ విధానం రద్దు,ఇన్సూరెన్స్ సౌకర్యం,ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలని సమస్యల పైన మే 20వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో జరిగే సమ్మెలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నుంచి పంచాయతీ కార్మికులు తమ విధిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన చట్టాలన్నిటిని రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చే ఈ చట్టాలకు వ్యతిరేకంగా పంచాయతీ రంగంలో పనిచేసేమహిళలందరూ పాల్గొనాలని, వేధింపులకు తొలగింపులకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో పంచాయతీ కార్మికుల హక్కులతో పాటు,మహిళలహక్కులను రక్షించుకునేందుకు ప్రతి ఒక్క పంచాయతీ మహిళా కార్మికురాలు ఈ సమ్మెలో పాల్గొనని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ముఖ్యంగాగ్రామపంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని,రాను రాను నిధుల కేటాయింపులలో కోతలు పెడుతూ కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయకుండా,గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుమారుతున్నాయని,ఈ విధానాలను పంచాయతీ కార్మికులు వ్యతిరేకించాలని,ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు,మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు,ప్రమాదాలలో మరణించిన కార్మికులకు ఆర్థిక సహాయం,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని నాలుగు లేబర్ కోళ్ల అమలుకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

చివరిగా బీబీనగర్ మండల కార్యదర్శి మంద యాదగిరి మాట్లాడుతూ 20వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బీబీనగర్ మండలంలోని పంచాయతీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని నాలుగు లేబర్ కోళ్ల అమలుకు వ్యతిరేకంగా కనీసవేతనాలను సాధించుకునేందుకు పోరాటాలలోపాల్గొనాలని పిలుపునిస్తూ సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ సమావేశం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్మికులునాంపల్లి భాస్కర్,అండాలు, నరసమ్మ,రాజు, బాలరాజ్,పూజ, శోభ,లక్ష్మి,గోవిందు,బాలనర్స,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల, సత్తుపల్లి పట్టణ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం





- **పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు.**
- **రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా. దయానంద్ విజయ్ కుమార్.**

మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గంలో 5 మండలాల వారిగా ( సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ ) మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ అబ్జర్వర్ ఈరోజు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేక సమావేశమై పార్టీ నిర్మాణంలో మీరు గ్రామస్థాయి నుంచి బూత్ లెవెల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని అన్ని కమిటీలు నిర్వహించే క్యాడర్ ను పెంచాలని పట్టణాల మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల వారీగా అధ్యక్షులు నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షుడుని నియమించి పార్టీ బలోపేతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు. సత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి మరియు నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామాకం గురించి పలు సూచనలు, సలహాలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని పార్టీ కష్ట కాలం నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కీ, గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో కల్పిస్తాము అని తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎ ఎం సి వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పింగళి. సామియేలు, 5 మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జెండా ఆవిష్కరణ మహోత్సవం

- **ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి రమేష్**

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో తెలంగాణా రాష్ట్ర విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెండాఆవిష్కరణమహోత్సవ కార్యక్రామానికి ముఖ్య అదితిలుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్మనోహర్,జనరల్ సెక్రటరీ మేడి రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం ఆర్. రవీందర్, ప్రధాన కార్యదర్శి బొట్ల. రాజేశ్వర్ హాజరై జెండా ఆవిష్కరించారు. ముందుగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధిలుగా ఎస్ ఇ సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం పనిచేయాలని,వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రమోషన్లో రిజర్వేషన్ వ్యతిరేకిస్తూ కొన్ని సంఘాలు న్యాయ స్థానాలు వెళ్లి తప్పుడు నివేదికలు సమర్పిస్తూ ప్రమోషన్ ఆపడం జరిగింది. కానీ మాకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ప్రమోషన్లను ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సాధించి తీరుతామని అన్నారు. అలాగే మా సమస్యలు ఏమైనా ఉన్నా ఇటు ప్రభుత్వంతో యాజమాన్యాలతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఇ వెంకటేశ్వర్లు (భువనగిరి ),మల్లికార్జున్ (చౌటుప్పల్) సబ్ డివిజన్ ఎ డి లు బాలు నాయక్,మచ్చేందర్,శ్రీకాంత్,కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు,కార్యదర్శి బీచుపల్లి,1104 జిల్లా అధ్యక్షులు యాదగిరి,327 జిల్లా అధ్యక్షులు మహేష్,బీసీ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు మురళి,భువనగిరి డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య,మహిళా ప్రతినిధి స్వరూప,వివిధ మండల ఏ ఇ లు, విద్యుత్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చిన వేళ

- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్

మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్ధ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి.అందులో భాగంగా ఈరోజు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ , పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. ఈరోజు 10 మంది లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు %డ% మంజురు పత్రాలను అందించినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## 25వ పెళ్లిరోజుకి మజ్జిగ పంపిణీ

- అభినందించిన ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు
- కుమార్తె సుష్మ ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్ లో క్లాస్ ఫస్ట్







మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

వేసవిలో ప్రయాణికులు,ఆర్టీసీ సిబ్బందికి సాంత్వన కలిగించాలి అనే సంకల్పంతో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.వారికి టీం సత్తుపల్లి తరపున,ప్రయాణికుల తరపున కల్లూరు మండల ప్రజల తరపున జానపాటి రోజ్ వేణు -సావిత్రి (రిపోర్టర్) దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుమార్తె సుష్మ ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్లో క్లాస్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన దాత రోజ్ వేణుకి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది యంగల వెంకటేశ్వర్లు, గోపాలస్వామి, జొన్నలగడ్డ సురేష్, జానపాటి దీప్తి ,సుష్మ, శృతి, కీర్తి నిఖిల్ ,జస్వంత్, ఇందు,అన్విక్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట రాములోరిని దర్శించుకున్న బిజెపి జిల్లా ఉపా ధ్యక్షుడు



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు శేషం వంశీధర చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సంపత్ రావు రోజుల్లో రబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు తో పాటు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండలం మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,తడిగొప్పుల రమేష్,మట్ట పవన్ రెడ్డి,కమ్మగోని అజయ్,పుట్ట శ్రీధర్,మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## సీబీఎస్ఈ బోర్డు పదవ తరగతి ఫలితాలలో జీనియస్ విద్యార్థుల ప్రభంజనం





మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భువనగిరికి చెందిన జీనియస్ హై స్కూల్ చెందిన విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచి రాష్ట్రస్థాయిలో కూడా రాణిస్తున్నామని అన్నారు.69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లాలో ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు.ఈ సందర్భంగా ఇట్టి ఫలితాలకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు.

# మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం చట్టవిరుద్ధం

- మ్యాక్ సొసైటీ అనుమతి రద్దు చేయాలి
- హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతారు
- జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి న్యాయం చేయాలి
- సమ్మక్క సారక్క సొసైటీ గిరిజనుల ఆవేదన



మనప్రగతి న్యూస్/ మంగపేట : మంగపేట మండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం పూర్తిగా చట్టవిరుద్ధం అని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం గిరిజనులు మంగళవారం విలేకరులసమావేశంలో డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలనుండి క్వారీ పర్మిషన్ జాయింట్ సర్వే జరిపించి అన్ని అనుమతులు పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘంద్వారా పొందామని వారు అన్నారు. కాని దానికి విరుద్ధంగా మా గ్రామంలో వాడగూడెం 4,వాడగూడెం 5 ఇసుక క్వారీ లకు గ్రామసభ నిర్వహించి శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఆమోదం తెలిపారు . కానీ మా సమ్మక్క సారక్క సొసైటీ జాయింట్ సర్వే చేసినప్పుడు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ అనేది లేదు.శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ 23 మంది సభ్యులతో యాక్ట్ 1995 చట్టం ప్రకారం జూన్ 7వ తేదీ 2023లో స్థాపించడం జరిగింది అని వారు అన్నారు.కాని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం లిమిటెడ్ 2010 వ సంవత్సరంలో స్థాపించి 110 సభ్యులతో అప్పటి నుండి ఇప్పటి వరకు అనగా 2025 వరకుఆడిటింగ్ చేసుకొంటు వస్తున్నామని వారు తెలియజేశారు. కానీ గ్రామ సభలో అధికారుల వైఫల్యం రాజకీయ నాయకుల అండదండలతో మా సొసైటీ కి గుర్తింపు లేదని తప్పుడు ప్రచారం చేసి మమ్ములను మా సొసైటీ ని గ్రామసభలో పాల్గొనకుండా చేశారు.మాకు అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించగా కోర్టు వారు మ్యాక్స్ సొసైటీని రద్దు పరచి ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలని రిట్ పిటిషన్ ద్వారా అన్ని శాఖలకు కోర్టు ద్వారా నోటీసులు వచ్చిన వారి తవ్వకాలు మాత్రం ఆపడం లేదు. గిరిజనులకు ఉపాధి కోసం సొసైటీల ద్వారా ఇసుక క్వారీలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తారు. కానీ ఇక్కడ మాత్రం భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారు అని వారు వాపోయారు. దీనివల్ల మాకు మా గిరిజనులకు ఉపాధి కోల్పోయి కుటుంబాలు గడవడం కష్టంగా మారింది కావున ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని సమ్మక్క సారక్క సొసైటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. హైకోర్టు ద్వారా వచ్చిన ఆర్డర్ కాపీని సంబంధిత అధికారులకు అందించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు కావున జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే గతంలో ఇచ్చిన మ్యాక్ సొసైటీ అనుమతులను రద్దుపరిచి తిరిగి మరల గ్రామసభ నిర్వహించి మా గిరిజనులకు సమ్మక్క సారక్క సొసైటీకి న్యాయం చేయాలని కోరారు.లేనియెడల గిరిజనుల అందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు వాసం మల్లయ్య, ఉపాధ్యక్షులు పోలబోయిన రవరాజు, మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య, మడి సతీష్, రాధాకృష్ణ,వాసం జమున, కల్తీ లక్ష్మి, వాసం లక్ష్మి, వాసం రజిత, మల్లికార్జున్, నరసయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనివి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి గారు మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, మురళి పంతులు సీసీ ఎస్ పద్మారెడ్డి, బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం ద్వారానే అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ

- అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్



మన ప్రగతి న్యూస్/ చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి

ప్రజల్లోచైతన్యం, అవగాహన ద్వారానే అడవులు, ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జైపూర్ మండలంలోని ముదికుంట శివారులో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో ప్లాంటేషన్ లలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు మంటలు ఎలా ఆర్పాలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సంస్థ పరంగా బ్లోయర్ లతో మంటలు ఎలా నియంత్రిస్తారో వివరించడం జరిగింది. ప్లాంటేషన్లు, అటవీ ప్రాంతాల మీదుగా వెళ్లేవారు బీడీలు సిగరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దని చెప్పారు. అడవులు, ప్లాంటేషన్లు కాలడం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ తో పాటు కాగజ్ నగర్, బెల్లంపల్లి రేంజ్ ల ప్లాంటేషన్ మేనేజర్లు లక్ష్మణ్, సునీత, ఫీల్డ్ సూపర్వైజర్లు రాజేష్, శ్రీనివాస్, వాచర్లు, సిబ్బంది శంకర్, సాయికిరణ్, లచ్చన్న, రాకేష్, ఓదెలు, సంజీవ్ లు పాల్గొన్నారు

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

మన ప్రగతి
RNI-TEL/2014/56375
బుధవారం
14.05.2025

# ఉపాధి ఆధారిత సాంకే తిక శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

- **స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో**

మన ప్రగతి న్యూస్/భూధాన్ పోచంపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ కార్యక్ర మాలకు అర్హత ఆసక్తిగల గ్రామీణ, పట్టణ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ డైరెక్టర్ ఎస్ .ఎస్.ఆర్. లక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చే, సంస్థలో మేధా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి, హాస్టల్ వసతి, భోజన వసతితోపాటు ఉద్యోగం కల్పించబడును అని ఆమె పేర్కొన్నారు.డైరెక్టర్ తెలిపిన సాంకేతిక కోర్సుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎలక్ట్రీషియన్, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ సర్వీస్(ఐటిఐ-డిప్లొమా పాస్), కంప్యూటర్ హార్డ్వేర్, సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సీసీటీవీ టెక్నీషియన్(10 వ తరగతి పాస్), టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజి , క్విల్ట్ బ్యాగ్స్ మేకింగ్ (8 వ తరగతి పాస్) వివరించారు. అర్హత ,ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 16వ తేదీన హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9133908000,9133908111 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మానికి విరాళాల సేకరణ



మన ప్రగతి న్యూస్. లింగాల గణపురం.

లింగాల గణపురం మండలం లోని నేలపోగుల గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గ్రామంలో నిర్మించే శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి విరాళాలు కోరగా మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి 50 వేల రూపాయలు విలువ గల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి 20000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దూసరి గణపతి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గైని ప్రవీణ్ కుమార్ గౌడ కుల పెద్ద మనుషులు ఆకుల ఇస్తారు ఆకుల కృష్ణ దూసరి వెంకన్న గైని కృష్ణ మచ్చుపాటి వెంకన్న గైని సతీష్ బాలగోని అనిల్ గాయని రాజశేఖర్ తీరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో దూకి మహిళా ఆత్మహత్య

మనప్రగతి న్యూస్/శంకరపట్నం:



శంకరపట్నం మండలం కొత్తగట్టులో కుటుంబ కలహాలతో స్థానిక రైతు కోరం కార్తీక్ రెడ్డి వ్యవసాయ బావి లో దూకి ఆత్మహత్య చేసుకుంది.రైతు కోరం కార్తీక్ రెడ్డి రబి సీజన్ పూర్తవడంతో ఖరీఫ్ పంట వేయడానికి నారుమడి చదును చేయడానికి బావి దగ్గరికి వెళ్లారు.బావిలో చూడక మృతదేహం పైకి తేలడంతో గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని బయటకి తీయడంతో తీగల రాజేశ్వరిగా గుర్తించారు.గత ఆరు నెలలుగా కొడుకు,కోడలు తరచూ గొడవలు పడుతూ వేర్వేరుగా ఉంటున్నారు. కుమారుడికి ఇద్దరు పిల్లలు ఉండడంతో తల్లిదండ్రులు వేరువేరుగా ఉండడంతో రాజేశ్వరి తీవ్ర మనస్థాపం చెందింది.తీగల రాజేశ్వరి సోమవారం మధ్యాహ్నం తన అమ్మగారింటికి వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్ళింది.మంగళవారం ఉదయం విగత జీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరుగా వినిపించారు.కుమారుడు తీగల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

# వరిగడ్డి వామిదగ్ధం

- **50 వేలు ఆస్తి నష్టం**



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వరిగడ్డి వాము పూర్తిగా దగ్ధమైనట్లు రైతు గంతోటి రామారావు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం చెన్నూరు లోని తన ఇంటి ముందు ఉన్న వరిగడ్డి వాము మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా మంటలు వచ్చి పూర్తిగా దగ్ధమైంది తన సొంత మరియు కౌలు పొలంలో పంట ద్వారా వచ్చిన వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. దీనివలన 50,000 రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ విషయమై తహసిల్దార్ పులి సాంబశివుడు కు విషయాన్ని తెలియపరిచామని పేర్కొన్నారు .సత్తుపల్లి నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

# కాప్రా డివిజన్‌లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభం

- **కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి**

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి



కాప్రా డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు మంగళవారం ప్రారంభించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో రూ.46లక్షల వ్యయం తో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభించామని తెలిపారు. దాదాపు 25సంవత్సరాల క్రితం ఏర్పడిన క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ వాసులు ఇళ్లముందు మురుగు నీరు, వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురై తన దృష్టికి తీసుకురావడంతో నూతన స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ ఏర్పాటు పనులు మంజూరు చేశారు. స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణంతో కాలానీవాసుల సమస్య తీరనుందని తెలిపారు. కాప్రా డివిజన్ లోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి తను నిరంతరం కృషిచేస్తున్నానని, తన క్రమశిక్షణ, దీక్షా దక్షతకు మెచ్చి కాప్రా ప్రజలు తనకు రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా భాధ్యతలు అప్పగించి వారికి సేవచేసే భాగ్యం కల్పించారని తెలిపారు. కాప్రా డివిజన్ ప్రజలకు ఋణపడి ఉన్నానని,డివిజన్ ప్రజల సేవలోఎల్లవేళలా అందుబాటులో డివిజన్ సమస్యలు పరిష్కరిస్తూ, డివిజన్ అభివృద్ధి పనులు చేపడుతున్నానని తెలిపారు.జనావాసాలు పెరుగుతుండడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూఅంతర్భాగ నీటి ప్రవాహం, నీటి స్థాయి తగ్గి తీవ్ర నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, వర్షపు నీటిని స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ (బాక్స్ వాటర్ డ్రైయిన్) ద్వారా రోడ్ల నీరు నివలకుండా చేసి ఆ నీటిని చెరువులు, నాలాలకు మల్లిస్తే భూఅంతర్భగ నీటి స్థాయి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం జిహెచ్ఎంసి డి ఈ బాలకృష్ణ, ఏ ఈ సూరజ్ సిబ్బంది అలాగే కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావ్, సంతోష్ చారి, ఆకుల సంతోష్, శ్రీకాంత్ గౌడ్, మనోజ్ కుమార్, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి అరుణ్ కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిరామ్, విజయ్ తదితరులు మరియు కాలనీల ప్రతినిధులు పంకజ్ శర్మ, రామ్మోహన్, నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు





- **గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు**

మన ప్రగతి న్యూస్/కేసముద్రం:



కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం సన్నహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికిముఖ్యఅతిథులుగాహాజరైన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల నాగేశ్వర్ రావు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అబ్జర్వర్ శ్రీమతి కూచన రవళి రెడ్డి..ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వర్ రావు,రవళి రెడ్డి, మాట్లాడుతూ..పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి.నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,పిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోలేపెల్లి మహేందర్,కార్యకర్తలు, మండల నాయకులు,జిల్లా నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కోమటి లాజరు అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి చిన్న కోరుకొండి గ్రామంలో తన బంధువుల ఇంటి వద్ద జన్మదినోత్సవ కార్యక్రమానికి వెళ్లి వస్తూ చిన్న కోరుకొండి పోచవరం మధ్యలో గేదెలు అడ్డు వచ్చి కింద పడటంతో తలకు శరీరంపై బలమైన గాయాలు తగలడంతో ప్రయాణికులు, బంధువులకు సమాచారం అందించడంతో వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు.

# విత్తన కంపెనీలపై టాస్క్ ఫోర్స్ తనిఖీలు నాణ్యమైన విత్తనాల సరఫరా నిర్ధారణకు చర్యలు



మన ప్రగతిని న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి:-

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో గండి మైసమ్మ దుండిగల్, కుత్బుల్లాపూర్ మరియు బాలానగర్ మండలాల్లోని పలు విత్తన కంపెనీలపై తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చంద్రకళ గారి నేతృత్వంలో ఈ తనిఖీలు జరిగాయి.ఈ తనిఖీల్లో హైదరాబాద్ విత్తన ధ్రువీకరణ అధికారి ఎం. శివకుమార్, మండల వ్యవసాయ అధికారులు యాదగిరి (కుత్బుల్లాపూర్), సాయి రమేష్ (బాలానగర్) పాల్గొన్నారు. కొంపల్లిలోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ప్రతి విత్తన సంస్థ నాణ్యమైన విత్తనాల తయారీ, సరఫరాకు కట్టుబడి ఉండాలని, అనుమతి లేని లేదా నాణ్యతలేని విత్తనాల సరఫరా చేస్తే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సుగుణభాయ్

మనప్రగతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి:-



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సుగుణభాయ్ మంగళవారం ఎదులాబాద్, మాదారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం కేంద్రాల నిర్వహణ తూర్పరి ఏర్పాట్లపై ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని,పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆయన వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
14.05.2025

# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించిన ప్రభుత్వ విప్

మన ప్రగతి న్యూస్/మేడిపల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు.అలాగే జరుగుతున్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు.

# వివిధ దేశాల సుందరీమణులు రానున్నందున..

- శోభాయ మయంగా సుందరీక రింప బడిన గ్రామీణ పర్యాటక కేంద్రం



మన ప్రగతి న్యూస్/భూదాన్ పోచంపల్లి:

పట్టు చీరెల తయారీలో ప్రసిద్ధిగాంచిన రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి కి ఈ నెల 15న వివిధ దేశాలకుచెందిన ప్రపంచ (అందేగత్తెలు) సుందరీమణులు రానున్నందున, ఇక్కడి గ్రామీణ పర్యాటక కేంద్రాన్ని రంగు-రంగుల తో , ముగ్గులతో, విద్యుత్ దీపాలతో సుందరీకరించ బడడం జరిగింది. పర్యాట కేంద్రంలోని అన్ని భవనాలను, హంపి థియేటర్ను, పార్కులో రోడ్ల ప్రక్కనున్న దిమ్మెల ను, పార్కు చుట్టూ ఉన్న ప్రహరీ గోడను, గేట్లకు రంగులు వేశారు.ముగ్గు లతో, విద్యుత్ దీపాలతో అలంక రించారు.పార్కులోని ఆచార్య వినోబా భావే, భూదాత వెదిరి రామచంద్రారెడ్డి విగ్రహాలను శుభ్రపరిచా రు. పర్యాట కేంద్రాన్ని తగు రీతిలో సుందరీక రించారు.అలాగే పార్క్ పక్కన ఉన్న వినోబా ఆశ్రమాన్ని సైతం రంగులతోసుందరిక రించడం జరిగింది. ఇది ఇలా ఉండగా మొత్తానికి సుందరీమణుల రాక కారణంగా, స్థానిక గ్రామీణ పర్యాటక కేంద్రం సుందరీ కరింప బడడం జరిగింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అంబటి తరుణ్ రెడ్డి



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో పాత ఇల్లు కూలి గాయపడిన కుటుంబాన్ని బీజేవైఎం యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరున్ రెడ్డి సందర్శించి పరామర్శించారు.పర్రె నర్సింహ మరియు బొడమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10,000 అందజేశారు.ఈ సందర్భంగా తరున్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి పాత ఇళ్లలో నివసిస్తున్న గిరిజన మరియు పేద కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కోసగాని కొండేశ్ గౌడ్,బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పుల శ్రీధర్,బీజేవైఎం మండల అధ్యక్షుడు కోసగాని వంశీ గౌడ్,ఉపాధ్యక్షుడు ప్రదీప్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు రావుల వెంకటేష్,బూత్ అధ్యక్షుడు మర్రి మహేష్ మరియు గ్రామ నాయకులు కోసగాని శంకర్,మర్రి నరేష్,సురేష్,ఉత్తల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం




మన ప్రగతి న్యూస్/కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురవడంతో బస్తి వాసులు గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు రాగ సదురు కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించి.డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హన్మంతన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్-మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు

# మెడికల్ షాపులో కొనే మందులు నకిలీ" వా ఒరిజినల్" వా

- కొనే సమయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..
- నకిలీ మందులను గుర్తించవచ్చు



మన ప్రగతి న్యూస్ /రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్

ప్రపంచ దేశాలకు మెడిసిన్స్ సరఫరా చేసే టాప్ ఫార్మా కంపెనీలు ఉండేది మన దేశంలోనే. కానీ, మన దేశంలో చాలా చోట్ల నకిలీ ఔషధాలు అమ్ముతుంటారు. వీటి వల్ల ప్రాణాల మీదికి తెచ్చుకున్న వారెందరో. కాబట్టి, మెడిసిన్ షాపుకు వెళ్లినపుడు నకిలీ ఔషధాలను గుర్తించేందుకు మారుమూల ప్రాంతాలలో నకిలీ మందుల అమ్మకం ఒక ప్రధాన సమస్య. కొన్నియమాలు పాటించండిఅనారోగ్య సమస్యకైనా వైద్యుడి అనుమతి లేకుండా మందులు తీసుకోవడం ఎప్పటికీ సురక్షితం కాదు. సొంతంగా మందులు కొని వాడటం వల్ల నకిలీ మందుల వాడే అవకాశం ఉంది. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల, మందుల గురించి పూర్తిగా తెలుసుకోవడం చాలా ముఖ్యం.

## నకిలీ మందులు ఇలా గుర్తించండి..

మెడిసిన్స్ కొనుగోలు చేసిన తర్వాత బిల్లు కచ్చితంగా అడిగి తీసుకోండి. నకిలీ మందులు అమ్మేవారు బిల్లు ఇచ్చేందుకు వెనుకాడుతారు,

## మందుల లేబుల్ చదవడం ద్వారా దాని నాణ్యత, ప్రామాణికత గురించి మీకు చాలా తెలుస్తుంది...

మెడికల్ స్టోర్‌లో మందులు కొనేటప్పుడు మందుల ప్యాకెట్ లేదా రేపర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ని స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేసి తనిఖీ చేయండి. మొత్తం సమాచారం తెలుస్తుంది. ఒకవేళ క్యూఆర్ కోడ్ లేకపోతే అది నకిలీదని అర్థం...

## కేంద్ర డేటాబేస్ నుంచి సమాచారాన్ని పొందండి..

ఔషధాలపై క్యూఆర్ కోడ్ అనేది ఒక అధునాతన వెర్షన్, దీనిని కేంద్ర డేటాబేస్ ఏజెన్సీ జారీ చేస్తుంది. ఈ కోడ్ క్రమం తప్పకుండా మారుతూ ఉంటుంది, నకిలీ క్యూఆర్ కోడ్‌లను సృష్టించడం చాలా కష్టతరం చేస్తుంది. దీని ద్వారా మీరు ఔషధం గురించి ఖచ్చితమైన సమాచారాన్ని పొందుతారు,

## హెల్ప్‌లైన్ నంబర్:

మందుల ప్యాకింగ్ పై హెల్ప్‌లైన్ నంబర్ తప్పకుండా ఇస్తారు. ఏదైనా ఔషధ ప్రామాణికత గురించి మీకు సందేహాలు ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపవచ్చు. దీని తరువాత కంపెనీ మీకు పూర్తి సమాచారాన్ని పంపుతుంది..వైద్యులు సూచనతోనే మందులను వాడండి: వైద్యుడి సలహా లేకుండా ఏదైనా ఔషధాన్ని చిన్నగా లేదా పెద్ద పరిమాణంలో తీసుకోవడం మీ ఆరోగ్యానికి హానికరం. అలాగే, మందుల ప్రభావం సరిగ్గా పనిచేసేలా వాటిని సరైన సమయంలో మరియు సరైన పరిస్థితులలో తీసుకోండి,

## మందుల ప్యాకేజీలు, లేబుళ్ళను జాగ్రత్తగా చదవండి:

మందుల ప్యాకేజీలు మరియు లేబుళ్ళపై ఉన్న మొత్తం సమాచారాన్ని జాగ్రత్తగా చదవండి. మందుల తయారీదారు, గడువు తేదీ గురించి సరిచూసుకోండి... ఇలా చేయడం వల్ల నకిలీ ఔషధాలను ముందస్తుగ గుర్తించవచ్చును

# ఖబర్దార్ ఈటెల రాజేందర్...

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒక మూరు?డు పిచ్చి పట్టిన లెక్క ముఖ్యమంత్రి ని నా కొడకా అంటూ మాట్లాడడం జరిగింది. గతం గుర్తుంచుకోవాలి నువ్వు టిఆర్ఎస్ పార్టీలో ఉండంగా మీ అన్నా అని చెప్పుకొని తిరిగే కేసీఆర్ నువ్వు దొంగవు బిడ్డ నువ్వు దొంగ పనులు చేస్తావు ప్రజల దగ్గర బోరున ఏడుస్తూ నేను దొంగను కాదు నేను దొంగతనం చేయలేదు అని చెప్పుకుంటూ మొసలి కన్నీళ్లు కారిస్తే నీకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యే ను చేశిండ్లు కానీ నువ్వు అది మరిచిపోయి ఇక్కడ ప్రజలను విస్మరించి ఎక్కడో హైదరాబాదులో రాజకీయ లబ్ధి కొరకు ఎంపీగా గెలిచి నిన్ను నమ్మి ఓటేసినటువంటి ప్రజలకు ద్రోహం చేసిన వ్యక్తివి. నువ్వు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అంత స్థాయా అంటావు కదా నాది సుదీర్ఘమైన రాజకీయం నేను ప్రజలతోనే ఉన్నా ప్రజలలోనే ఉన్నానని మరి నిన్ను నేను నాయకుడిని నమ్మకుండా మెడలు వట్టి బైటికి ఎందుకు ఏంటి మీ ఆస్తులను అటాచ్ ఎందుకు చేసిండు తెలుసుకో ఒక ముఖ్యమంత్రి కి ఏ పరిధిలో ఏ విషయాన్ని ఎలా తెలుసుకోవాలో మా ముఖ్యమంత్రి కి బాగా తెలుసు వారు పరిపాలన సక్రమంగానే చేస్తారు. వారి సక్రమమైన పరిపాలన ఓర్చుకోలేక పిచ్చి లేసినోని లెక్క నీకు నీ పార్టీలో ఎటువంటి విలువ లేదు కాబట్టి నన్ను జనం మర్చిపోతున్నారే నా ఉనికి పోతాంది నా ఉనికిని కాపాడుకోవాలంటే ఎవరినో ఒకరిని తిడితే గాని నన్ను గుర్తు పెట్టుకోరు జనం అని ముఖ్యమంత్రి ని నీ నోటికొచ్చినట్టు పిచ్చి కుక్క లెక్క వాడు వీడు నా బిడ్డ ఖబర్దార్ అని మాట్లాడడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఇప్పటికైనా పది సంవత్సరాల మంత్రిగా నాకు అనుభవం ఉన్నదని చెప్పుకుంటావే ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదుటి వ్యక్తిని ఎలా గౌరవించాలో నేర్చుకో నీకు నేను చెప్తున్నా అని ఏకవచనంతో మాట్లాడేటటువంటి నీకు రాజకీయ విలువలు ఉన్నాయా లేవా తెలుసుకో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నువ్వు అని సంబోధించడం నీ పిచ్చితనానికి మార్పు ఇంకొక్కసారి రేవంత్ రెడ్డి ని గాని కాంగ్రెస్ పార్టీని గానీ విమర్శించినట్లయితే బిడ్డ ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నిన్ను వదలరు నీ వెంటే ఉంటారని గుర్తుంచుకో అని జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ బండి మల్లేష్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుయగ్గని శ్రీనివాస్ సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# పీహెచ్సీలో పెరుగుతున్న సాధారణ ప్రసవాలు

- ప్రభుత్వ దావకానలపై నమ్మకంతో గర్భిణీల చూపు.



మనప్రగతి న్యూస్/ శంకరపట్నం :

శంకరపట్నం మండల పీహెచ్సీలో సాధారణ ప్రసవాలు రోజురోజుకు పెరుగుతున్నవి.కన్నాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సునీతకు మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు గ్రామ ఆశా సరూప కు సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు, స్వరూప పీహెచ్సీకి తరలిస్తూ, పి.హెచ్ డాక్టర్ శ్రావణ్ కి సమాచారం అందించారు.డాక్టర్ శ్రావణ్ సునీతకు సాధారణ ప్రసవం చేసి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు. డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.గత రెండు నెలలుగా పీహెచ్సీలో 6 సాధారణ ప్రసవాలు జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్వో అనిల్, ఏఎన్ఎంలు శ్రీవాణి,స్వప్న లు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండల కోరమేను పెంపకల రైతులకి శుభవార్త

మన ప్రగతి న్యూస్/ములకలపల్లి



కోరమేను చాపల పెంపకానికి ములకలపల్లి మండలం ఏపీ ఎం మహిళా సంఘాల సమావేశంలో మాట్లాడుతూ స్ ఈ ర్ ఏ - డి ర్ డి ఎ ఉదయ్ ఆక్వార్డినేన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 10 యూనిట్లకి ప్రధానమంత్రి పీఎం.ఈజీపి స్కీం కింద 30% సబ్సిడీ, పాన్ కార్డులో సివిల్ ఉండి 50, వేలు రూపాయలు బ్యాంక్ రుణాలు ఇచ్చే అవకాశం ఉంది అని స్వయం సహాకర మహిళ సంఘాలు పట్టా పాసుబుక్ ఉండి ఎకరం లోపు బోరు వేయించు చెరువు ఉన్న ఆసక్తిగల వ్యవసాయ రైతులకి తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నానని, వారు అన్నారు, మండలంలో అన్ని పంచాయతీల రైతులందరూ అర్హులని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ములకలపల్లి మండల హెడ్ క్వార్టర్లో ఏపీ ఎం కలకొండ సంపత్ కుమార్ తెలియపరిచారు.

జిల్లా ప్రగతి
మన ప్రగతి
RNI-TEL/2014/56375
ప్రతి అక్షరం ప్రగతి కోసం
....తెలుగు జాతీయ దిన పత్రిక



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన దడిగె ఎల్లయ్యకి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,బిఆర్ఎస్ నాయకులు మోరిగడి వెంకటేష్,కృష్ణంరాజు,స్కైలబ్ రెడ్డి,స్వామి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కటాక్షపూర్ లో నీళ్లు కరెంటు కట్



మన ప్రగతి న్యూస్ /ఆత్మకూరు :

ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో నీళ్లు కరెంట్ కట్ చేయించిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో గల డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న వారు గ్రామపంచాయతీలో నమోదు చేసుకోలేదని ఇంటి పన్నులు కట్టడం లేదని మండుటెండల్లో నీరు లేక అల్లాడిపోతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు రెండు రోజులుగా వీధి దీపాలు కూడా కట్ చేసినట్లు కాలనీలో ఉన్న బోరు వద్ద స్టార్టర్ గ్రామపంచాయతీ సిబ్బంది తీసుకెళ్లినట్టు కాలనీవాసులు తెలిపారు

## కూరగాయల మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి



మన ప్రగతి న్యూస్/ నర్సంపేట

నర్సంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది.అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వేచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచారని, తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురదలో నేల పైన పెట్టడానికి వీలు లేదని రోడ్డుపై విచ్చలవిడిగా కూరగాయల అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ,డిఈ,ఇంజనీర్లు కూరగాయల వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ప్రజాపాలన

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

నియోజకవర్గం లో రాజకీయాలకు అతీతంగా పరిపాలన కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే సంక్షేమ పథకాలు అన్నిటిని అర్హులైన ప్రజలందరికీ అమలు చేస్తున్నామని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 6మండలాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 55వేల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. నియోజకవర్గం లోని పేదలకు 7500 ఇల్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్ల మాదిరిగానే ఇది పేదల ఆశయాలకు నాంది అన్నపూర్ణ పథకం కింద ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నాం. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న వారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి పార్టీలకు అతీతంగా వారికి అండగా నిలుస్తున్నాం అన్నారు. దేవరుప్పుల మండలంలో పది మందికి గాను 379,000 కొడకండ్ల మండలంలో 11 మందికి మూడు లక్షల 52,500 పాలకుర్తి మండలం లో 28 మందికి తొమ్మిది లక్షల 25 వేల ఐదు వందల రూపాయలు,పెద్దవంగర మండలంలో 9 మందికి 251000,రాయపర్తి మండలంలో 33 మందికి 11,88,500, తోరూర్ మండలంలో 15 మందికి ఐదు లక్షల 25 వేల ఐదు వందల రూపాయలు తొర్రూరు పట్టణానికి ఒక లక్ష 44 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను సందర్శించిన జాటోత్ హుస్సేన్ నాయక్





మన ప్రగతి న్యూస్/ నర్సంపేట

నర్సంపేట మెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. నియోజకవర్గం లోని పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ నర్సంపేటలోని మెడికల్ కళాశాలను సందర్శించి మెడికల్ కళాశాలలోని మౌలిక సదుపాయాలను కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అనంతరం మెడికల్ కళాశాలలోని అవుట్సోర్సింగ్ పోస్టుల్లో జరిగినా అవకతవకలను వెంటనే సూపర్డెంట్ ఒక నివేదికను సమర్పించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల అశుభ్రతతో నిండి ఉండగా దానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ ఈ కార్యక్రమంలో...... ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ), ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, అన్ని మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు,బిజెపి కార్యకర్తలు, అన్ని మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం





- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు వరమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల వివాహ కుటుంబాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుటుంబ పెద్దగా పెద్దన్న పాత్ర పోషిస్తూ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందని తెలిపారు. ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని పెదవంగర మండలం లో అర్హులైన పేదలకు 19 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించామన్నారు. పేదలకు వైద్య ఖర్చులు భారం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తూ ఆదుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు 111 మందికి రూ. 37 లక్షల 66 వేల ఐదు వందలు చెక్కులను అందించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక భారం లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి దక్కిందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కలవాలా విద్యుత్ ఉప కేంద్రాన్ని ముట్టడించిన రైతులు

- ఒకే రోజు 20 సార్లు విద్యుత్తు అంతరాయం. కాలిపోయిన మోటార్ల
- అధికారులను నిలదీస్తున్న రైతులు.



మన ప్రగతి న్యూస్ /నర్వ

నర్వ మండల పరిధిలోని సిపూరు గ్రామంలో విద్యుత్తు అంతరాయం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఏకంగా విద్యుత్ ఉపకేంద్రాన్ని ముట్టడించి ఆందోళన వ్యక్తం చేస్తూ తున్న సంఘటన మంగళవారం మండల పరిధిలోని కలవాలా విద్యుత్ ఉప కేంద్రం వద్ద జరిగింది . రైతులు అధికారులను నిలదీశారు.సోమవారం రోజు కరెంటు పది నిమిషాలు కూడా సరిగా నిలువ లేక, కరెంటు 20 సార్లు పోయి పోయి రావడంతో సిపూరు గ్రామంలో మోటర్లు ఖాళీ, పైపులైన్లు ఇళ్లల్లో ఫ్యాన్లు టీవీలు పాలి పగిలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిపూర్ గ్రామంలో యాసంగి వరి పంటలు ముగియడంతో, మరియు ఇప్పుడున్న చెరుకు మునగ తోట్లు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు తెలియజేశారు. నర్వ మండల కేంద్రంలో మొత్తం మూడు సబ్ స్టేషన్లు ఉన్న, మిగతా రెండు సబ్ స్టేషన్ లో కరెంటు యధావిధిగా కొనసాగుతున్న, కల్వల్ సబ్ఫేషన్లో కరెంటు సరిగా సరఫరా అవ్వట్లేదని రైతులు మండిపడ్డారు. కరెంటు ఎందు గురించి సరిగా ఇవ్వట్లేదని లైన్ మాన్ ను, ఆపరేటర్లను రైతులు అడిగితే, కరెంటు లైన్ ల కింద చెట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని ఊసులు చెప్పుతూ కాలం వెలదీస్తున్నారని రైతులు తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, ఫోను తీయట్లేదని రైతులను చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు.ఇలాగే కరెంటు పోయి పోయి వస్తే చెరుకు మరియు మునగ తోటలు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు గమనించి రైతులను దృష్టిలో ఉంచుకొని సరైన వేళలో కరెంటు సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపూర్ గ్రామ చెరుకు మరియు మునగ తోట రైతులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మన ప్రగతి న్యూస్ ములకలపల్లి

ములకలపల్లి మండల కేంద్రంలో విద్యుత్ లైన్ ల మరమతులా కారణంగా ఉదయం 8:30 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా




నిలిపివేయడం జరుగుతుందని ములకలపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ బోయపాటి నరేష్ కుమార్ తెలిపారు.ఆ గ్రామాల ప్రజలు రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.